3. హృదయ సంతాపదుః- ఖ దురంతమగు చింత - ల్వదిలించు వారెవ్వరు - నెమ్మది నిచ్చి - పదిలమ్ముతో మోక్ష - పద మిదుగో యంచు - పదమను వారెవ్వరు - ఎన్నడు నిన్ను = వదలి వెయ్య మంచు - మృదువాక్యములు తెల్పి - ముద మిచ్చు వారెవ్వరు నింకొక నాఁడు = సదయుఁడై క్రీస్తుఁడు - చనుదెంచి నిను ముక్తి - [1]సదనస్థునిగఁ జేయు శాస్త్రోక్త మిటులుండ ॥లోకము॥

- పురుషోత్తము చౌదరి

## 481 లోక సౌఖ్యత్యజనము

రా -పున్నాగ తా-త్రిపుట

చాలును లోక భోగములు - చాలును = చాలును మీనమును బట్టు - గాలమైయున్న భోగములు ॥చాలును॥

1. ఎండమావులే నీరనుచు = మెండుగఁ బరుగిడు జింక కుప - ముండనై బలహీను నైతిఁ ॥చాలును॥
2. బూరుగ పండారగింపఁ = గోరి కాచికొని యున్నట్టి - కీరసామ్య మైతి నయ్యో ॥చాలును॥
3. దీపపు దీప్తి నాశించి = యూపిరి విడు పురుగు రీతిఁ - బాపపు భ్రమచే నట్లయితిఁ ॥చాలును॥
4. పూలతోఁటయందుఁ బెరుగు = బూరుగ వృక్షంబునై నే - మేలునకు మూలముగాన నైతిఁ ॥చాలును॥
5. చల్లిన వితనము ల్జంపు = చౌట భూమి వలె నేఁ గాఁగ - సత్యము నిష్ఫలమయ్యె నకట ॥చాలును॥
6. మాయ సంత నైతి యేసు = నాయక నన్విడక మార్పు - జేయుమి నెన రుంచి నాపైఁ ॥చాలును॥
7. తొల్లి నన్ రప్పించినట్టి = చల్లని సువార్త తేజ - ముల్లమందు నుండఁ జేయ ॥చాలును॥

[1]స్థానమందు ప్రవేశించినవాని.



8. మంచు పోల్కె ననుఁ జేయుటకై = ముంచుమీ నీ రక్తాంబుధిలోఁ - బెంచుమి నీ వాక్సారము చేఁ ॥చాలును॥
9. చెడ్డ బిడ్డ నయ్య నేను = దొడ్డ రక్షకుండ వీవు - అడ్డులేక నన్నుఁ బ్రోవు॥చాలును॥

- బేతాళ జాన్

## 482 క్రైస్తవ యాత్ర

రా -బిలహరి తా-అట

పదరే సోదరులార - పంమపురిఁజేర - మధుర జీవాధార - పదవిచేకూర = తుది మొదలును ఆపద - రేబగలు లేని - సదనంబునకు జేర - సదయు డేసునిఁ గూడి ॥పదరే॥

1. ఎన్ని దినములు బ్రతుక - నేమి సౌఖ్యంబు - అన్ని విధముల జూడ -నధిక కష్టంబు = కన్ను మూసిన నాఁడు - మన్ను పాలౌదుము - మున్ను జాగ్రత్తనొంద-కున్న నష్టము గల్గుఁ ॥బదరే॥
2. ధరణి బ్రతుకును గోర - మరణ భయంబు - దరిలేని చింతలఁ - దగిలి నిత్యంబు = పరి పరి విధముల - పరుగు లెత్తుట లేల - నిరతంబును సువార్త - సరణిఁ గన్గొని వడిగఁ ॥బదరే॥
3. ధనము సంపాదించి - ఘన మదిక మున్న - తనువే సతము గాదు - అను భవము సున్న = ఇనుఁ డెంద మావు-లను గోర నేపాటి - తనివి దీరు నిచ్చో-టను నా పాటే దీరుఁ ॥బదరే॥
4. పరలోక మార్గం - బిరుకై గన్పడును జోరగా సంకటములు - నెరిజుట్టుకొనును = పరమ జనకుని కృపా - వరము తోడుగ నున్న - వెరపు నొంద మింక - సరకు సేయుము పద ॥బదరే॥
5. ఇహ స్నేమముల మన - కిఁకఁజాలుఁ జాలు - బహు దినంబులు సేయంఁ - బడె నేమి మేలు = మహిమ దూతల స్నేహ - మమరు నచ్చట - మనకు అహహా యేసుని జూడ - నధిక సంతోషంబు ॥పదరే॥
6. మనల తోడ్కొని పోవ - ఘనుఁడు యెహోవా - యనంబు తన శుద్ధా - త్మను నిచ్చి కావ = నెనలేని యద్దంకు - లను దాఁటింపను గృప - గనుపర్చి తోడుగ - నునిచె వేగము గూడి ॥పదరే॥